

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 15064 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 73.837టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 0, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం100.013మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## పార్టీ బలోపేతానికి పని చెయ్యండి

ఇద్దరికి రాష్ట్ర అధ్యక్షులు పల్లా సూచన



**నెల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త-వైద్యం :** జిల్లాలోని రేషన్ మాఫియాపై నుడా చైర్మన్ కోటంరెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సమక్షంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి లను వివరణ కోరేందుకు మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిపించారు. జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ఇద్దరితో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు సమావేశం అయ్యారు. విబేధాలు పక్కన పెట్టీ పార్టీ బలోపేతానికి పని చెయ్యాలని సూచించారు. సామరస్యంగా మాట్లాడి.. వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టారు.. టీడీపీ నాయకులు ఎవరైనా సరే మీడియా సమావేశాలు పెట్టాలనుకుంటే జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అనుమతితో పెట్టాలని తెలిపారు...

## జడ్పీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 18, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడో శనివారం చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈఓ జె మోహన్ రావు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ విజయ భాస్కర్ రావు ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. తర్వాత జిల్లా పరిషత్ కార్యాలయంలో ర్యాలీ నిర్వహించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ విజయ భాస్కర్ రావు జిల్లా పరిషత్ పరిపాలన అధికారులు, జడ్పీ సిబ్బంది ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 18, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడో శనివారం చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టర్ కార్యాలయ ఏవో విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణ మొత్తం కలెక్టరేట్ సిబ్బందితో శుభ్రం పరిశుభ్రం చేసి అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఓ విజయ్ కుమార్‌తో పాటు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిఆర్డిఏలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

- చెట్లు నాటిన డిఆర్డిఏ పిడి నాగరాజ కుమారి




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 18, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడో శనివారం చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో, డిఆర్డిఓ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా డిఆర్డిఏ ఆవరణంలో చెట్లు నాటి కార్యాలయ ఆవరణ మొత్తం పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ నాగరాజ కుమారితో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నవ విధ భక్తితో మోక్షం పొందవచ్చు

రాజరాజేశ్వరానందస్వామి



**సంగం అక్టోబర్ 18 ప్రభాతవార్త** సంగం తిరమనకొండపైన శ్రీరాజరాజేశ్వరీదేవి జ్ఞానపీఠం నందు లోక కళ్యాణం,ధర్మ సంస్థాప నార్థం 45 రోజులు శ్రీలలితా రుద్రమహాయజ్ఞం 27 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్బంగా పీఠాదిపతులు శ్రీరాజరాజేశ్వరానందస్వామి భక్తులకు జ్ఞాన బోధ చేశారు. దుర్లభమైన మానవ జన్మను అందరు నవవిధ భక్తిద్వారా జీవితాన్ని సార్ధకత చేసుకోవాలని లౌకిక సుఖాలు అశాశ్వతమైనవని శివపార్వతుల నామస్మరణ ధ్యానం,ప్రాణాయామం ద్వారా అరోగ్యం మనశాంతి,కార్యసిద్ది పొందవచ్చునని తెలిపారు. మానవులకు సహజమని ధర్మ బుద్దితోతో జీవినం గడిపిన దేవతల అనుగ్రహం తప్పక లభిస్తుం దని స్వామి వివరించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## జిఎస్‌టి వెసులుబాటుతో ప్రజలకు భారీ ఊరట :మంత్రి ఆనం



**ఆత్మకూరు, అక్టోబరు18, ప్రభాతవార్త :** ప్రభుత్వం జిఎస్‌టి తగ్గించడం ద్వారా ప్రజలకు భారీగా ఊరట లభించిందని, ధరలు అధికంగా తగ్గాయని, నిత్యావసరసరుకులై 2వేలవరకు ఆదా అవుతుందని, వ్యవసాయఅనుబంధ రంగాలకు ప్రయోజనకరమని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరులో జిఎస్టీ సంస్కరణల వలన కలిగెడి ప్రయోజనాలను వివరించేందుకు జిఎస్‌టి, రవాణాశాఖల ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీని మంత్రి ఆనం ప్రారంభించారు. అనంతరం స్తానిక మున్సిపల్ బస్టాండువద్ద ఏర్పాటు చేసిన అవగాహనాసదస్సులో మంత్రి రామనారాయణరెడ్డి ప్రసంగించారు. జిఎస్‌టి ప్రవేశపెట్టేముందు ఆర్ధికశాఖా మంత్రిగా తాను కూడా అధ్యయనం కోసం పలుదేశాల్లో పర్యటించానని ఆయన గుర్తుచేసుకున్నారు. జిఎస్‌టి2.0తో అన్నివర్గాలకు మేలు చేకూరుతుందని, ప్రతి కుటుంబానికి 2వేలరూపాయల వరకు ఆదా అవుతుందని, ప్రభుత్వాలు చేసే మంచిని ప్రతి ఒక్కరికీ తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం ఉపయోగపడే నిత్యావసరసరుకులపై జిఎస్‌టి 18నుండి 5శాతానికి తగ్గినందున ధరలు బాగా తగ్గాయన్నారు. మందులపై, రైతులకుపయోగపడే పరికరాలపై శాతానికి తగ్గిందన్నారు. ప్రధానంగా రవాణారంగంలో జిఎస్టీ సవరణలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఆయన తెలిపారు. ఒక్కో వాహనంపై ఎనిమిదివేలనుండి 2లక్షల రూపాయల వరకు తగ్గుతుందన్నారు, ప్రతి ఇంటికి జిఎస్‌టి ఫలాలు అందేలా, ప్రతి కుటుంబంలో ఆనందం నింపిన ప్రధాని నరేంద్రమోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రామనారాయణరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మకూరు పట్టణంలోని ట్రాక్టర్ల, స్కూటర్ల షోరూమ్‌లను మంత్రి ఆనం సందర్శించారు. జిఎస్‌టి తగ్గింపువలన ధరలు తగ్గిన వాహనాల వివరాలను షోరూమ్ యజమానులనడిగి మంత్రి ఆనం తెలుసుకున్నారు. నూతనంగా స్కూటర్లు, ట్రాక్టర్లు కొనుగోలు చేసిన వినియోగదారులకు మంత్రి ఆనం చేతులమీదుగా



తాళాలు అందజేశారు. ఒక్కో ట్రాక్టర్‌ధరలో 40వేలరూపాయలు తగ్గిందని ,తమకెంతో మేలు జరిగిందని యజమానులు మంత్రి ఆనంకు తెలిపారు. ఆర్డీవో భూమిరెడ్డి పావని,జిఎస్‌టి జాయింట్‌కమీషనర్ కిరణ్‌కుమార్, రవాణాశాఖ ఉపకమీషనర్ చందర్, మున్సిపల్ చైర్మెన్ వెంకట రమణమ్మ, కమీషనర్ గంగాప్రసాద్, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, కేతా వేణుగోపాల్‌రెడ్డి, సుంకర పెంచలచౌదరి, కౌన్సిలర్లు, పలువురు నాయకులు, ప్రజలు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం.సహాయనిధి చెక్కులు పంపిణీచేసిన మంత్రి ఆనం





**ఆత్మకూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త :** ఆత్మకూరులో శనివారం రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రభుత్వం మంజూరుచేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీచేశారు. పేద,మధ్య తరగతిప్రజలకు ఆరోగ్యభద్రత కల్పిస్తూ వారికి అన్నివిదాలా ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి ఆనం పేర్కొన్నారు, శనివారం ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండువద్ద నిర్వహించిన సభలో నియోజకవర్గ పరిధిలోని 111 మందికి 85.5లక్షల రూపాయల చెక్కులను మంత్రి రామనారాయణరెడ్డి పంపిణీ చేశారు. వివిద రకాల వ్యాధులకు వైద్యం చేయించుకొని ఆర్ధికంగా ఇబ్బందిపడుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్ధికసాయమం దిస్తూ అండగా నిలుస్తున్నారని, కూటమి ప్రభుత్వంలో ఏఒక్కరూ ఇబ్బందిపడకూడదనే లక్ష్యంగా సి.ఎం.రిలీఫ్‌ఫండ్ అందిస్తున్నారని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు రెండుజతల దుస్తులు, ఇతరు సామగ్రి కలిగిన కిట్లను మంత్రి ఆనం పంపిణీ చేశారు.125మంది కార్మికులకు ఆరు లక్షలరూపాయల కిట్లను ఆయన అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఆర్డీవో భూమిరెడ్డి పావని,కమీషనర్ గంగాప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగు దేశం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "శుభ్రమైన గాలి" అనే అంశంపై జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ .సౌజన్య ఆద్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. స్వచ్ఛమైన గాలి మానవ జీవనానికి పునాది. గాలి అనేది మన ఆరోగ్యం, శ్రేయస్సు, భవిష్యత్తు తరాల స్థిరత్వానికి కీలకమైనదని పేర్కొన్నారు. చెట్లు గాలిని శుద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి పౌరుడు చెట్టు నాటడం, దానిని సంరక్షించడం ద్వారా తోడ్పడాలని పిలుపునిచ్చారు. పునర్వినియోగ శక్తి, పరిశుభ్ర ఇంధనాలను ఉపయోగించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. పరిశ్రమలు, కర్మాగారాలు కఠినమైన కాలుష్య నియంత్రణ చట్టాలను పాటించాలని సూచించారు. స్వచ్ఛమైన గాలిని కాపాడేందుకు మనందరం కలిసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి చంద్రమోహన్ , ఎస్‌బి 2 సిఐ శ్రీనివాస రెడ్డి, ఆర్ఐ వెల్ఫేర్ రాజారావు, హెచ్‌జి ఆర్ఐ పాల్ రాజ్, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు నియోజకవర్గానికి 10వేల సోలార్ యూనిట్లు మంజూరు

విద్యుత్ పొదుపుతో పాటు ఆదాయం కూడా లభిస్తుంది

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**ఆత్మకూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త :** పిఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఆత్మకూరు పట్టణ ప్రజలందరూ ముందుకు రావాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపుని చ్చారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని ఒక ఇంటిపై ఏర్పాటుచేసిన సోలార్ ప్యానల్స్‌ను మంత్రి స్వయంగా పరిశీలించి, ఆ ఇంట్లో ఏసీ, టీవీ, గీజర్, ఫ్రిడ్జ్ సోలార్‌తో పనిచేస్తున్న విధానాన్ని యజమానిని అడిగి తెలుసుకున్నారు. తమకు సోలార్ విద్యుత్ వలన ఎంతో ఉపయోగంగా ఉందని, విద్యుత్‌బిల్లు చాలా తగ్గిందని వారు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ప్రత్యేకంగా అమలుచేస్తున్న పిఎం సూర్యఘర్ పథకంతో అనేక ప్రయోజనాలున్నాయన్నారు. ఆత్మకూరు నియోజకవర్గానికి సుమారు 10వేల పైగా సోలార్ యూనిట్లు మంజూరైనట్లు చెప్పారు. 2 కిలోవాట్లు, 3 కిలోవాట్ల మేరకు సామర్థంతో ప్రతి ఇంట్లో ఈ యూనిట్లు ఏర్పాటుచేసుకోవచ్చన్నారు. 2 కిలోవాట్లకు ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్‌స్టాల్ చేస్తుందన్నారు. ఇతర వర్గాలకు సబ్సిడీతో అందిస్తుందని చెప్పారు. జీఎస్టీ ఐదు శాతానికి తగ్గడంతో పదివేల వరకు తగ్గింపు కూడా వర్తిస్తుందని చెప్పారు. ఇంటికి పోను మిగులు విద్యుత్ ద్వారా కూడా ఆదాయం సమకూరుతుందన్న మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రజలందరూ సోలార్ వైపు మొగ్గుచూపాలని పిలుపునిచ్చారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా

### క్లీన్ ఎయిర్, థీమ్ నిర్వహించిన సైకిల్ ర్యాలీ






**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 18, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడో శనివారం రోజు చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం క్లీన్ ఎయిర్ థీమ్ తోటి నెల్లూరు నగరంలోని బట్వాడి పాలెం నుంచి సారాయినఅంగడి సెంటర్ మరియు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు సైకిల్ ర్యాలీని నిర్వహించారు. సైకిల్ ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ జీవితంలో స్వచ్ఛమైన గాలి చాలా ముఖ్యమైనది అని అందువల్ల ఆక్సిజన్ నాణ్యతను బాగుండాలి అని అన్నారు. ముఖ్యంగా నగర పరిధిలో క్లీన్ ఎయిర్ చాలా ముఖ్యమైందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈరోజు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో మరియు జిల్లా ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రజా రవాణా వ్యవస్థలో ఆటోలు ,కార్లు ,బస్సులు ఎక్కువ ఉన్నాయని పర్యావరణానికి ఉపయోగపడే విధంగా సైకిల్ ర్యాలీని నేడు ప్రమోట్ చేయడం జరిగిందన్నారు. ఇందులో దాదాపుగా 300 మంది పైచిలుకు పాల్గొన్నారు అన్నారు. అదేవిధంగా మొక్కలు నాటుట వల్ల కార్బన్ డయాక్సైడ్ మరియు కార్బన్ మోనాక్సైడ్ వంటి వాటిని నిలువరించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని తదనుగుణంగా ర్యాలీ అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. మంచి వర్షాలు పడుతున్న నేపథ్యంలో వాతావరణ పరిస్థితులు అనుగుణంగా జిల్లాలోని ప్రతి ఒక్కరూ చెట్లు నాటి ఆక్సిజన్ నాణ్యతను పెంచే విధంగా అందరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నగర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరూ దీపావళి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అదేవిధంగా తగు రక్షణ మరియు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, వివిధ శాఖల అధికారులు తడితరులు పాల్గొన్నారు

## బైక్ అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు

**– మానవత్వం చాటుకున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి**



**దగదర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన ఆలూరు రోడ్డు జాతీయ రహదారిపై టూ వీలర్ బైక్‌పై వెళ్తున్న వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. పోలీసు తెలిపిన వివరాల మేరకు.. తుకాలపల్లె ఇందిరమ్మ కాలనీకి చెందిన బాలే వెంకటకృష్ణ అనే వ్యక్తి బైక్‌పై ఇనుమడుగు నుండి ఏలూరుకు వెళ్తున్న క్రమంలో అల్లూరు రోడ్డు రైల్వే బ్రిడ్జి వద్దకు రాగానే బైకు అదుపు తప్పి రోడ్డుపై పడిపోయాడు. తీవ్ర గాయాలయ్యాయి. వెనుకనే మంగళగిరిలో ఒక కార్యక్రమానికి కారులో వెళ్తున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రోడ్డు పడి ఉన్న వెంకటకృష్ణను చూసి మానవత్వంతో సహాయ చర్యలు చేపట్టారు. గాయపడిన వ్యక్తిని నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న దావత్ పోలీసు స్టేషన్ సిబ్బంది గమ్యస్థానానికి చేరుకుని సహచరులు చేపట్టారు. ఎస్సై జంపని కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ స్పాస్టిక్ సెంటర్లో ముందస్తు దీపావళి వేడుకలు



**నెల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త –వైద్యం :** నెల్లూరు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఎమ్మెస్సార్ స్పాస్టిక్ సెంటర్‌లో శనివారం ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు, స్పాస్టిక్ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీ దాసరి రాజేంద్ర ప్రసాద్ దీపావళి పండుగ గురించి వివరిస్తూ చిన్న దీపాన్ని వెలిగించి ఆ కాంతిని పంచడంలోని ఆనందం గురించి ఈ పండుగ తెలియజేస్తుందని, నరకాసురవధ జరిగిన శుభ సందర్భంగా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దీపావళి పండుగను జరుపుకుంటున్నామని, మనం ఎన్ని పండుగలు నిర్వహించుకున్నా దీపావళి పండగ పిల్లల చిరునవ్వుల పసిడి కాంతుల పండుగని, ఈ పండుగ మనందరి జీవితాలలో వెలుగులు నింపాలని అన్నారు. ఈ వేడుకల్లో పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు సిబ్బంది కూడా పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

## రైతుల సమస్య పరిష్కారం ఎమ్మెల్యేకు ధన్యవాదాలు



**కొడవలూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** మండలంలోని గుండాలమ్మపాలెం, నాయుడుపాలెం, కొడవలూరు రెవెన్యూ పరిధిలో ఉన్న రైతులు శనివారం తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డికి విన్నపత్రం అందజేసి మాట్లాడారు. ఆయా గ్రామ పొలాల్లోకి రైతులు వెళ్లాలంటే అనేక అగచాట్లు పడేవారని తెలిపారు. రైతులు డొంకకు బాట ఏర్పాటు గురించి కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి తెలపడంతో స్పందించిన ఆమె రెవెన్యూ అధికారులకు పరిశీలన చేయమని తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు రెండో పంట వేసినందున బాట వేసేందుకు వీలు లేకపోయింది.మూడు గ్రామాలకు సంబంధించి వీఆర్వోలను, సర్వేయర్ ను త్వరలోనే పంపి సర్వే చేయించి బాట ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.దీంతో రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తువ్వర ప్రవీణ్ కుమార్, రవీంద్ర, సూరి సామేలు, వినోద్, కలిచేటి హరినాథ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఒగు శ్రీనివాసులు, దస్తగిరి, రాచగిరి సీనయ్య, రైతులు పాల్గొన్నారు.

## బోగోలు మండల సర్వసభ్యసమావేశం

**బిట్రగుంట అక్టోబర్ 18 ప్రభాతవార్త :** బోగోలు మండల సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఎంపీపీ మేకల సుజాత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ఎంపీటీసీ సభ్యులు, గ్రామసర్పంచ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలోని సమస్యలను వారు అధికారులు దృష్టికి తీసుకోనివచ్చారు. ఇటీవల నూతనంగా నాగులవరం సొసైటీ అధ్యక్షులు గా ప్రమాణస్వీకారం చేసిన చిలకపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో రైతులకు యూరియా అందుబాటులో ఉన్నదన్నారు. సొసైటీలోనూ, రైతు సేవా కేంద్రాలలోను ప్రభుత్వ నిబంధనలమేరకు అందిస్తారని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.సొసైటీ అధ్యక్షులు గా తనను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అవకాశం కల్పించినందుకు సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. సమావేశం లో విశ్వనాథ రావుపేట లో డ్రైనేజీ పారుదల సమస్యను గ్రామసర్పంచ్ గందూరి మంజుల సభ దృష్టికి తెచ్చారు. సమావేశం లో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

## పొలంవివాదమే కులప్రస్తావన రానేలేదు,దేవరాల కుటుంభపెద్దలు



**జలదంకి, అక్టోబర్18, ప్రభాతవార్త:** ఆరోజు తిమ్మసముద్రం గ్రామంలో దేవరాల శ్రీకాంత్‌యాదవ్,కంచర్ల కంచర్ల వేణు కుటుంబాలకు పొలంవివాదానికి సంబందించి కొద్దిపాటి వాదోపవాదాలు జరిగాయేకాని కులప్రస్తావన రానేరాలేదని జలదంకి మండలం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన శ్రీకాంత్‌యాదవ్ పెదనాన్నలు దేవరాల మహేశ్వం ారావు ,వెంకటేశ్వర్లు,మాల్యాద్రి,గద్దగుంట రమేష్‌లు స్పష్టంచేశారు.ఇటీవల ఆరెండు కుటుంబాలమద్య నెలకొన్న వివాదానికి సంబంధించి ఇరుకుటుంబాల పిర్యాదుమేరకు కేసున మోదైవుంది.అయితే సమాజిక మాద్యమాలలో యాదవ కులంపై దాడి కులంపేరుతో దూషణ వంటివి రకరాకాలుగ వైరల్‌కావడం మండలంలో తీవ్ర చర్చనియాంశమైంది.సంచలనం రేకెత్తించిన ఈప్రచారాలపై యాదవ నేతలమంటు కొంతమంది జలదంకి పోలీస్‌స్టేషన్‌లో మన కులానికి సంబందించి గృహిణిపై దారుణంగ దాడిజరిగితే అధికారపార్టి వత్తిళ్ళతో అణగదొక్కే కార్యక్రమం జరిగింది నిరసిద్దాంరండంటు సోషల్‌మీడియాలో పిలుపునిచ్చి వున్నారు .ఈక్రమంలో శనివారం దేవరాల కుటుంబాలపెద్దలు విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి ఆరోజు ఏంజరిగిందన్నదానిని వివరించారు.ముఖ్యంగ కుటుంబ గొడవలికి రాజకీయరంగు పులిమి లబ్దిపొందాలని చూస్తున్న వైనంపై విచారం వ్యక్తంచేశారు.మాముత్తాతల కాలంనుంచి కొద్ది కుటుంబాలు మాత్రమే యాదవులము నివసిస్తున్నామని అయితే ఎప్పుడుకూడ మెజారిటివర్గమైన కమ్మకులస్తులు మమ్ములను తక్కువచేసి చూసిన సందర్బాలు లేవని స్పష్టంచేశారు.మాకార్యాలకు వారిని ఆహ్వానిస్తాము, వారి కార్యాలకు మమ్ములను పిలుస్తారు అందరం కలసిమెలసి సఖ్యతగ వుంటున్న సందర్భంలో ఈవ్యక్తిగత గొడవ జరగడం దానిని చిలువలు పలువలుగ చిత్రీకరించి తూర్పారబట్టడం తమను కలచివేసిందని పెదవివిరిచారు.తట్టుకోలేక జరిగింది బయటపెడదామని తప్పనిసరి పరిస్థితులలో మీడియాముందుకు వచ్చామని వారు పేర్కొ న్నారు. దయచేసి ఆవివాదాన్ని పక్కదోవపట్టిచ్చే ప్రయత్నం చేయొద్దని ఇంతటితో పుల్‌స్టాప్ పెట్టాలని వారు ఈ సందర్భంగ హితవుపలికారు.

## వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో పూడిక తీత తువ్వర ప్రవీణ్ కుమార్



**కొడవలూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** మండలంలోని కాంగ్రెస్ కాలువ ఇటీవల పూడిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్న క్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సొంత నిధులతో పూడికతీత పనులు చేయించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తువ్వర ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజ కవర్గంలో రైతులు సమస్యలను తెలిపిన వెంటనే పరిష్కారం చేస్తున్న ఎమ్మెల్యే ఎవరంటే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొనియాడారు. మండల ఇంచార్జ్ మంగమూరు శ్రీహరి రెడ్డి ఆదేశాలతో మొదటి పంట కు రైతులకు అవసరమయ్యే కాలువలకు పూడిక తీత పనులు చేయించాలని ఇరిగేషన్ ఏఈ ని కలవడం జరిగిందని ఆయన తెలియజేశారు.

## ఉచిత న్యూరో వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**గోనుపల్లి(రాపూరు),అక్టోబరు18ప్రభాతవార్త :** మండలంలోని గోనుపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించే ఉచిత మెగా న్యూరో వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గోనుపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడు, సంఘ సేవకుడు ఈగా రాజా రెడ్డి కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ గోనుపల్లి గ్రామంలోని గ్రామ సచివాలయం వద్ద తిరుపతిలోని యామిని న్యూరో కేర్ సెంటర్ అధినేత ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ యామిని ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ యామిని రోగులకు వైద్యపరిక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో పక్షవాతము, పక్షవాత నివారణ, మూర్ఛవ్యాధి, తలనొప్పి, మైగ్రేన్, తల తిరగడం, దీర్ఘకాల నొప్పులు, వెన్నుపూస, డిస్క్ సమస్యలు, మెడ, నడుము నొప్పి, నరాల బలహీనత,నిరసం,కండరాల బలహీనత, కాళ్లు లాగుట, తిమ్మిర్లు, మంటలు, బి.పి,షుగర్, విషజ్వరాలకు సంబందించి పరిక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేస్తారనీ ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యూరియా లేక ఆందోళన చెందుతున్న రైతులు

**రాపూరు,అక్టోబరు18ప్రభాతవార్త :** రాపూరు మండలంలోని నిమ్మరైతులు శాస్త్రవేత్తల సూచనల మేరకు కాంప్లెక్స్ ఎరువుల మీద విసుగు పుట్టి కాంప్లెక్స్ ఎరువులు వద్దు సూటి ఎరువులు ముద్దు అని నమ్మినారు. హార్టికల్చర్ అధికారుల మాట మీద నమ్మకంతో ప్రవేటు ఎరువుల దుకాణాలలో ఎస్.ఎస్.పి ప్లస్ పోటాష్ తీసుకొన్నారు. అయితే నిమ్మచెట్లకు యూరియా వేసే సమయం మించి పోతున్నప్పటకి మండలంలోని 18 రైతు సేవా కేంద్రాలలో ఇప్పటి వరకు యూరియా సరపరా లేకపోవడంతో పాటు ప్రవేటు దుకాణాలలో సైతం యూరియా రాకపోవడంతో నిమ్మరైతులు అల్లాడిపోతున్నారు. ఇతర మండలాల్లో కొన్ని ఎరువుల దుకాణాలలో యూరియా వున్నప్పటికి వారు మేము పక్క మండలాలకు యూరియా ఇవ్వము అని చెపుతున్నారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రాపూరు మండలానికి యూరియా సరఫరా చేసి నిమ్మ రైతులు కష్టాలు తీర్చాలని రైతులు కోరుతున్నారు.

## లింగ అసమానతలు సమాజానికి హానికరం



**తోటపల్లి గూడూరు, అక్టోబర్ 18 ప్రభాత వార్త:** లింగ అసమానతలు సమాజ అభివృద్ధికి హానికరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బరత్నమ్మ అన్నారు. శనివారం మండలంలోని ఈదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయబాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సుబ్బరత్నమ్మమాట్లాడుతూ, బాలికా దినోత్సవ ప్రాధాన్య తను విద్యా ర్థులకు వివరించారు. బాలికలపై జరుగుతున్న అన్యాయాలు, అత్యాచారాలను అరికట్టడంలో ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి 2012 అక్టోబర్ 11న మొదటిసారిగా అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించిందని తెలిపారు. బాలికలు విద్య, పోషణ, వైద్యం, భద్రత వంటి రంగాల్లో ఎదుర్కొంటున్న లింగ అసమానతలను తగ్గించే దిశగా ప్రత్యేక రక్షణ చర్యలుతీసుకోవడం జరుగుతోందని ఆమెపేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ కుమార్తెల పెంపకంపై బాధ్యతగా వ్యవహరించాలని, బాలికలు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## తిరుమల పాద యాత్రికులకు పండ్లు, ఇతర వస్తువుల పంపిణీ



**కోవూరు, అక్టోబరు 18 ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన భక్తులు రమేష్ స్వామి, రవికుమార్ స్వామి ఆధ్వర్యంలో తిరుమలకు పాదయాత్రగా శనివారం బయలుదేరారు. ఈ పాదయాత్ర భక్తులకు శనివారం బాలాయపల్లి మం డలం పుట్టరాజుకండ్రిగ వద్ద జొన్నవాడ దేవ స్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి తన భక్తిభావాన్ని చాటుకున్నారు. పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు పండ్లు,ఇతర వస్తువులు అందజేసి పాదయాత్ర బృందానికి తన సంఘీభావం తెలిపారు. పాదయాత్రలో విశ్రాంతి కోసం తగిన ఏర్పాట్లు కూడా చేసి వారిని ఆప్యాయంగా పలకరించారు. మాట్లాడుతూ తిరుమల శ్రీవారి పాదయాత్ర అనేది అత్యంత భక్తితో కూడుకున్న విశ్వాస యాత్ర అని, అటువంటి వారికి బుడుతలా చిరు సహాయం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీటీసీ నాగరాజు, ఆదిశేషారెడ్డి, తదితరులు ఉన్నారు.

## బ్రెస్ట్ క్యాన్సర్‌ను సకాలంలో గుర్తిస్తే నివారణ సులభతరం



**నెల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త –వైద్యం :** బ్రెస్ట్ క్యాన్సర్‌ను సకాలంలో గుర్తించడం ద్వారా నివారణ సాధ్యమవుతుందని ఐఆర్సీఎస్ క్యాన్సర్ హాస్పిటల్ మెడికల్ సూప రింటెండెంట్ డాక్టర్ ఎం. నాగేశ్వం ారావు అన్నారు. శనివారం నెల్లూరులోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ క్యాన్సర్ హాస్పిటల్లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మన దేశంలో రొమ్ము క్యాన్సర్ ప్రథమ స్థానంలో ఉందన్నారు. మహిళలు ఈ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రొమ్ములో ఎటువంటి మార్పులు ఉన్నా సకాలంలో గుర్తించి మామోగ్రామ్ అనే ఎక్స్‌రే ద్వారా నిర్ధారించుకొని వైద్యం పొందాలని మహిళలకు సూచించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐఆర్సీఎస్ నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ వాకాటి విజయ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పూర్వం 45 సంవత్సరాలు దాటిన స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ లక్షణాలను చూసేవారమని, ప్రస్తుతం అతి తక్కువ వయసున్న యువతులు, స్త్రీలలో ఈ క్యాన్సర్‌ను చూస్తున్నామని తెలిపారు. 30 ఏళ్లు దాటిన ప్రతి మహిళ రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధి భారిన పడకుండా ప్రాథమిక దశలోనే నివారణ పొందవచ్చు అన్నారు. అనంతరం చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ టి.లక్ష్మీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అంకాలజిస్టు డాక్టర్ మౌనికారెడ్డి, రేడియాలజిస్టు డాక్టర్ హరిత రాణి, పెథాలజిస్టు డాక్టర్ నందిత, పేషెంట్ కౌన్సిలర్ కన్యాకుమారి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వెంకట భాస్కర్, క్యాన్సర్ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ ర్యాలీ



**ఉదయగిరి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం కావలి రవాణా శాఖ ఆధ్వర్యంలో ఉదయగిరి హైస్కూల్ నుంచి పంచాయతీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాల కొనుగోలు జీఎస్టీ తగ్గింపు విధానాన్ని లబ్దిదారులకు వివరించారు. 99 వస్తువులపై జీఎస్టీ తగ్గింపు జరిగిందని, కూటమి ప్రభుత్వంలో జీఎస్టీ భాగా తగ్గింపు జరిగిందని సామాన్య ప్రజలకు ఆదాయం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కే.కరుణాకర్, బి.గోపి నాయక్, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ ఎన్వీ సుబ్బారావు, లక్ష్మీ ప్రసన్న హోండా షోరూం ఓనర్లు పూజిత, టీవీఎస్ షోరూం ఓనర్లు ఈశ్వరి, బజాజ్ షోరూం ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా సైకిల్ ర్యాలీ




**ఉదయగిరి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి హైస్కూల్ నుంచి స్థానిక పంచాయతీ బస్టాండ్ వరకు విద్యార్థులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రకృతి పరంగా వచ్చే గాలిని ప్రతి ఒక్కరు కాపా డుకోవాలని ప్రతి ఒక్కరూ పబ్లిక్ వాహనాలు వాడుకోవాలని ఎంపీడీవో తెలిపారు. ఏ వస్తువునైనా కాలిస్తే కర్బన కాలుష్యాలు వస్తాయని అన్నారు. చెత్తాచెదారాలు రోడ్లపై కాలువలపై వేయరాదని పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క ఇంటిని ఐదు మొక్కలు ఇస్తున్నాం ప్రతి ఒక్కరు ఈ మొక్కలను నాటి కాపాడుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని కాలుష్యాన్ని నియంత్రించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా సేల్స్ టాక్స్ అధికారులు ఎంఈఓ, అధికారులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి అగ్రికల్చరల్ కాలేజీ ప్రాంగణంలో జాబ్ మేళా



**ఉదయగిరి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతీ యువకులు సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సారథ్యంలో గురువారం ఉదయగిరి మండల కేంద్రంలోని మేకపాటి రాజమోహన్‌రెడ్డి అగ్రికల్చరల్ కళాశాల ప్రాంగణంలో పలు కంపెనీలు, వారి మేనేజర్లతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన యువకులు హెచ్‌టీటీపీఎస్://ఎన్ఏఐపీయుఎన్‌వైఏఎం.ఏపీ.జీవోవీ.ఇన్/యుజర్ రిజిస్ట్రేషన్ వెబ్ సైట్ లింక్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. పదవ తరగతి పైబడి చదివిన 18 సంవత్సరాల నుండి 39 సంవత్సరాల నిరుద్యోగ యువతీ, యువకులు ఈ చక్కని సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. కావున మన తెలుగుదేశం జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు తమ తమ పంచాయతీలోని నిరుద్యోగ యువతీ, యువకులకు తెలియపరిచి ఈ జాబ్ మేళాలో పాల్గొని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకునేలా చూడాల్సిందిగా కోరారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి ఉత్సవాలు



**కావలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం సమీపాన వేంచేసి ఉన్న అమ్మలు గన్న అమ్మ శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి, దేవతా సహిత శ్రీ గంగమ్మ తల్లి తిరునాళ్ల ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఎంతో భక్తి శ్రద్ధలతో రెండవ రోజు అయిన శనివారం జరిగాయి. ఇక్కడి అమ్మవార్లు ఎంతో మహిమ గల వారిని అనుకున్న కోరికలను తీర్చే కొంగుబంగారాలు అని నమ్మకం ఉన్నందున ఈ తిరుణాలకు భక్తులు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పొంగళ్ళు పెట్టుకుని మొక్కులను తీర్చుకోవడం జరిగింది. అనంతరం అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపట్టడం జరిగింది. అమ్మవారి కి పూల అలంకరణ ఒట్టూరు గ్రామానికి చెందిన వెయ్యల శ్రీనివాసులు అత్యంత వైభవంగా చేపట్టడం జరిగింది.తిరునాళ్ల సందర్భంగా అమ్మవారి ఆలయాలను ప్రత్యేక పూలతో, విద్యుత్ దీపాలంకరణలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దడం జరిగింది. ఉదయం నాదస్వరం, పాత:సూక్తులు, ఉత్సవ విగ్రహములకు విశేష అభిషేకములు, మహా పత్యంగిరా, వారాహి, సర్వ గ్రామ దేవత హోమములలో అత్యధికంగా భక్తులు,ప్రజలు పాల్గొనడం జరిగింది. రాత్రి గంగ పెట్టెలు, బుల్లి ఆవులు, వీరంగంతో అన్నగారి పాలెం వారిచే ప్రదర్శించడం జరిగింది. అనంతరం చింతామణి పూర్తి నాటకం, సత్య హరిచంద్ర వారణాసి కాటి సీను లను ప్రదర్శించడం జరిగింది. ఇక్కడ జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలు, భక్తులను ఎంతగానో ఆకట్టుకోవడం జరిగింది.


**RAMIREDDY SUBBARAMI REDDY ENGINEERING COLLEGE**
(AUTONOMOUS)
(Accredited by NAAC with "A" Grade, Approved by AICTE, Permitted by Govt. of A.P. & Affiliated to JNTU Anantapur)
N.H.-16, Kadanuthala (V), Bogole (M), Kavali-524142, SPS Nellore (Dt.)
Non-minority Institution :: Ph: 08626-297655, Mobile: 9640832229, 9948189711
EAPCET Code: RSRN Website: www.rsrec.edu.in

**NOTIFICATION FOR ADMISSION INTO I BTECH CATEGORY "B" SEATS: 2025-26**
Applications are invited from eligible candidates for admission into B.Tech I Year course under 30% Category 'B' (Management Quota) seats for the Academic year 2025-26 in the following branches in accordance with rules and guidelines as prescribed by APSCHE & AP State Government:

| B.Tech Course | CIVIL | EEE | ECE | CSE | CSE (AI&DS) |
|---|---|---|---|---|---|
| Sanctioned Intake | 60 | 60 | 240 | 360 | 60 |
| 30% Category–B seats | 18 | 18 | 72 | 108 | 18 |

Application forms can be downloaded from the college website or obtained from the office of the College during working hours. The Last date for submission of filled in applications along with copies of relevant certificates/documents by Reg. Post or in person in the College office is 23-10-2025 Merit/selected list will be displayed on 25-10-2025. For more details and updates in admission process visit the college website.
For Admission details Contact: 9948189711
Date: 18.10.2025 Sd/- Principal


## గ్రీన్ క్రాకర్స్ ని వాడండి,పర్యావరణాన్ని పరిరక్షించండి



**కావలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** గ్రీన్ కాకర్స్ ని వాడి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు దీపావళి పండుగను ఆనందంగా,ఆరోగ్యంగా జరుపుకోవడంతోపాటు పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని తెలియజేశారు.సాధారణ టపాకాయల్లో ఉండే రసాయనాలు ఆరోగ్యము మరియు పర్యావరణము రెండింటికి హానికరమని తెలియజేశారు.టపాకాయలు నుండి వెలువడే నైట్రోజన్ ఆక్సైడ్లు, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు ఊపిరితిత్తులను దెబ్బతీసి ఆస్తమా, బ్రాంకైటీస్ వంటి శ్వాసకోశ వ్యాధులను కలుగజేస్తాయని తెలియజేశారు. కావున మన ఆరోగ్యము, మన పర్యా పర్యావరణము, మన చేతుల్లో ఉందని, వాటిని రక్షించుకోవడానికి తక్కువ హాని కలిగించే గ్రీన్ క్రాకర్స్ ను వాడవలెనని తెలియజేసినారు.ప్లాస్టిక్ దీపాలకు బదులుగా మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగించి పర్యావరణాన్ని కాపాడాలి అన్నారు.

## గ్రీన్ దివాళి నినాదంతో నలంద ఒలింపియాడ్ స్కూల్ లో ప్రీ దీపావళి



**కావలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** కావలి గోళ్ళమూడి వారి వీధిలో ఉన్న నలంద ఒలింపియాడ్ స్కూల్ నందు ముందస్తు దీపావళి పండుగ సంబరాలు శనివారం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి దీపాలు వెలిగిస్తూ లక్ష్మీ దేవి పూజను చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎండి. వసీం మాట్లాడారు చెడు మీద మంచి సాధించిన విజయమే దీవాలి అని తెలియచేశారు. నిరాశ, నిస్పృహ వంటి అంధకారంలో ఉన్న పిల్లలు వెలుగులు చిమ్ముతూ ప్రకాశవంతమైన దీపాల వలే వెలుగొందాలి అని మన అభివృద్ధిలో అడ్డుపడే నరకాసురుడిని వధిస్తూ విజయం సాధించాలని పిల్లలకు తెలియచేశారు. పర్యావరణానికి నష్టం కలిగించకుండా చిన్న చిన్న మూగ జీవాలకు ఎటువంటి అపాయం కలగకుండా ఉండటం కోసం ప్రతి ఒక్కరూ గ్రీన్ దివాలి ని జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడారు దీపావళి పండుగను ఎందుకు జరుపుకుంటున్నాము దాని ప్రాముఖ్యత ఏమిటి ఈ పండగ విశిష్టత ఏమిటి అన్న దాని గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అనంతరం విద్యార్థులు ప్రమిదలు వెలిగించి ప్రతి ఒక్కరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



**కలువాయి అక్టోబర్ 18 ప్రభాతవార్త :** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని మండల అభివృద్ధి అధికారిని ఎ.శైలజా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిషత్ కార్యలయం ప్రారంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యాలయం సిబ్బంది ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఒ జీవి రమేష్ బాబు సీనియర్ సహాయకులు మలిశెట్టి రమేష్‌బాబు జూనియర్ సహాయకులు కెవి శ్రీనివాస్ కుమార్, శ్రీ సౌక్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులు దుర్వినియోగం లో వాస్తవం లేదు



**అనంతసాగరం,అక్టోబరు18,ప్రభాతవార్త :** సోమశిల గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయంటూ వైసిపి నాయకులు చేసిన ఆరోపణలు వాస్తవం కాదని సోమశిల పంచాయతీ సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సోమశిల గ్రామ పంచాయతీకి మంజూరైన నిధులు సక్రమమైన పద్ధతిలో పంచాయతీ ప్రజల అవసరాలకు ఉపయో గిస్తున్నామన్నారు. తాగునీటి పైపుల మరమ్మత్తులు, రోటరీ బోర్లు, నూతన బోర్లు, గ్రామ ప్రజలకు అం దుబాటులోకి తెచ్చామన్నారు. విద్యుత్ దీపాలు, శానిటేషన్, మురుగు కాలువల మట్టి తొలగింపు నిబంధ నలమేరకే ఖర్చు చేశామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు , రాష్ట్ర దేవదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పర్యటనకు బ్లీచింగ్ కొనుగోలు చేశామన్నారు. సంవత్సరం నుంచి పంచాయతీకి నిధులు మంజూరు కాలేదని పంచాయతీలో పరిపాలన నిమిత్తం అప్పుచేసి పనులు చేసి చేపట్టడం జరిగిందన్నారు. నిధులుదుర్వినియోగమయితే ఎటువంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నామన్నారు.

## విజితమ్మ మృతికి మాజీ మంత్రి కాకాణీ నివాళి



**ముత్తుకూరు,అక్టోబరు18ప్రభాతవార్త :** ముత్తుకూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లంరెడ్డి జనార్ధన్ రెడ్డి సతీమణి పల్లంరెడ్డి విజితమ్మ మృతికి మాజీ మంత్రి కాకాణీ గోవర్ధన్ రెడ్డి నివాళులర్పించారు. జనార్ధన్ రెడ్డి నివాసంలో విజితమ్మ పార్థివ దేహానికి పూలామాల వేసి కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం కాకాణీ మాట్లాడుతూ విజితమ్మ మృతి పట్ల వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెల్పుతు న్నామన్నారు.ఉన్నత వ్యక్తిత్వం కలిగిన విజితమ్మ మరణించడం దురదృష్టకరమని, జనార్ధన్ రెడ్డి కుటుంబం విషాదం నుండి తెరుకోని ముందుకు నడిచే ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కాకాణి వెంట పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వున్నారు.

## శ్రీకొలను పాఠశాలను తనిఖీ చేసిన డైట్ సీనియర్ అధ్యాపకులు



**అనుమసముద్రంపేట ,అక్టోబరు18,ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండలం శ్రీకొలను ప్రాథమిక పాఠశాలను శనివారం జిల్లా డైట్ సీనియర్ అధ్యాపకులు ఎల్. నటరాజన్‌మూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సి,డి గ్రేడ్ విద్యార్థుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మధ్యాహ్నం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో క్లస్టర్ సమావేశానికి హాజరై ఉపాధ్యాయుల హాజరు, పాఠశాలల వారీగా విద్యార్థుల ప్రగతి ,ఎఫ్ఎల్ఎన్, టరల్ తరగతుల గురించి చర్చించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్త్రీ శిశు సంక్షేమ కార్యాలయంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర



**నెల్లూరు సిటీ, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛమైన గాలి – ఆరోగ్యకరమైన జీవనం" అనే అంశం కింద ప్రతి నెల మూడవ శనివారం జరుపుకునే కార్యక్ర ామంలో భాగంగా శనివారం నెల్లూరు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారిత అధికారి కార్యాలయం, చిల్డ్రెన్ హోమ్ ప్రాంగణాలలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ సాధికార అధికారిని బి. హేనా సుజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు జిల్లా బాలల సంరక్షణ అధికారి బి సురేష్, పిడి ఆఫీస్ ఈవో సునీత, చిల్డ్రన్ హోమ్ సూపరిండెంట్ కే దుర్గా దేవి, పీడీ ఆఫీస్ సిబ్బంది, ఐసిపిఎస్ సిబ్బంది, శిశు గృహ సిబ్బంది, చిల్డ్రన్ హోమ్ సిబ్బంది స్వచ్ఛమైన గాలి – ఆరోగ్యకరమైన జీవనం" అనే అంశంపై స్వచ్ఛంద గా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కార్యాలయం, చిల్డ్రెన్ హోమ్ ప్రాంగణాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పిడి కార్యాలయ సిబ్బంది, చిల్డ్రెన్ హోమ్ సిబ్బంది, ఐసిపిఎస్ విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు. అందరూ కలసి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## కోనలో నృసింహుని నిత్యఅన్న ప్రసాదానికి రూ.1 లక్ష విరాళం



**పెంచలకోన(రాపూరు), అక్టోబరు18(ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహం స్వామి వారి నిత్య అన్న ప్రసాదానికి శనివారం స్వామి వారి భక్తు లు రూ. 1లక్ష విరాళాన్ని ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి అంద జే శారు. కడప జిల్లా, ప్రొద్దుటూరుకు చెందిన శ్రీ అనకాల జ్ఞానశ్రీ జన్మదినం సందర్భంగా వారి తండ్రి నరసింహులు,తల్లి ప్రియాంకాలు స్వా మి వారిని దర్శించుకొని పూజలు నిర్వహిం చారు. అనంతరం స్వామి వారి అన్నప్రసాదం నిమిత్తం రూ. 1లక్ష విరాళాన్ని ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి అందజేశారు. స్వామి వారి అన్నప్రసాదానికి విరాళం అందించిన దాతలకు స్వామి వారి చిత్రపటాన్ని తీర్థ ప్రసాదాలను శ్రీనివాసుల రెడ్డి అందజేశారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, అక్టోబరు 18 ప్రభాతవార్త :** కోవూరు లో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవ స్థానంలో శని త్రయోదశి సందర్భంగా ప్రాత: కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చ కులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మడపర్తి శేఖర్ దంపతులు, కుటుంబ సభ్యు లు వ్యవహరించారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు.

## విఎస్‌యూ లో బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రామ్



**వెంకటాచలం, అక్టోబరు 18, ప్రభాతవార్త:** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలోని బిజి నెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో కొత్తగా చేరిన విద్యార్థుల కోసం "ఇండక్షన్ ప్రోగ్రామ్" ఘ నం గా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆ చార్య అల్లం శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సంద ర్భంగా వీసీ ఆచార్య శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థులు విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న వనరులను, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, క్రమశిక్షణ, సమయపాలన, నైతిక విలువలతో కూడిన నాయకత్వ లక్షణాలను అలవరచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. రిజిస్ట్రార్ డా. కె. సునీత ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు విశ్వవిద్యాలయ వాతావరణాన్ని, సదుపాయాలను తెలుసుకుని, సామూ హికంగా పనిచేయడం, సామాజిక బాధ్యతలను నేర్చుకోవచ్చని తెలిపారు.బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆచార్యులు, అధిపతులు మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని, విభాగంలో ఉన్న అధ్యాపక వనరులు, పరిశోధన, ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. ఆత్మవిశ్వాసం, బృందంతో పనిచేసే తత్వం వంటివి కెరీర్ ఎదుగుదలకు దోహదపడతాయని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, మేనేజ్మెంట్ ఆచార్యులు సుజా ఎస్. నాయర్, డా. చెంచురెడ్డి, విభాగాధిపతి డా. జి. సాయి శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ప్రభుత్వ భనాలు



**ఉదయగిరి, అక్టోబర్ 18, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలోని శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయం గా మారాయి అన్న విమర్శలు వస్తున్నాయి. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ కార్యాలయం భవనంలో ఆకతాయిలు నిత్యం మద్యం తాగుతూ బాటిళ్లను అక్కడే పడేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. దీనిపై అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## దేవాదాయ శాఖమాత్యులకు ఆహ్వానం



**వింజమూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త** వింజమూరు మండలం గుండెమడగల గ్రామం నందు శ్రీ సీతారామస్వాముల వారి దేవస్థానం శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణరెడ్డికి ముఖ్య అతిధులుగా విచ్చేయమని ఆహ్వాన పత్రికను టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జడ్పీ మాజీ చైర్మన్ పి.చంచల బాబు యాద వ్, కార్యనిర్వాహకులు టీడీపీ సీనియర్ నాయ కులు అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, అంకినపల్లి శివశంకర్‌రెడ్డి, చీమల రత్నాకర్‌రెడ్డిలు ఆహ్వాన పత్రికను అంద జేశారు. మాట్లాడుతూ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో ఆలయ నిర్మాణం జరుగుతున్న విష యం అందరికి తెలిసిందేనని ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రపై అవగాహన ర్యాలీ



**సైదాపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త** మం డల కేంద్రమైన సైదాపురంలో ఎంపీడీవో ఎం వీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రపై విద్యార్థులు సైకిల్‌పై బస్టాండ ప్రాంతంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, పా ల్యూషన్ తగ్గింపు, మొక్కల నాటడం తదితర అంశాలపై అవగా హన కల్పించారు. ఏవో మురళికృష్ణ, పంచా యతీ కార్యదర్శి ఇంద్రాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించరాదు



**వింజమూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త** వింజమూరులోని శ్రీ సుబ్రహ్మణ్య నవోదయ అండ్ సైనిక అకాడమీ విద్యాసంస్థ నేడు ఆదివారం నిర్వహించ నున్న జిల్లా స్థాయి మెగా టాలెంట్ టెస్టు ను నిర్వహించరాదని ఎంఈఓ పి.రమేష్ మధుసూదన్‌రెడ్డిలు ఆదేశాల మేరకు ఎంఈఓ కార్యాలయం సిబ్బంది నోటీసులు అందజేశారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల నుండి ఎ లాంటి అనుమతులు లేకుండా నాలుగు ఐదు తరగతులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని విద్యాశాఖ అధికారుల అనుమతి లేకుండా తరగ తు లు ఎలా నిర్వహిస్తున్నారు. వివరణ ఇవ్వాలని వారు నోటీసులో పేర్కొ న్నారు. అలాగే నిర్వహించదలచిన టాలెంట్ టెస్టును విరమించుకో వా ల్సిందిగా నోటీసులో పేర్కొన్నారు. అంతే కాకుండా ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకుండా నిర్వ హించినట్లయితే ప్రభుత్వ చర్యలకు గురి కావాల్సి వస్తుందని వారు నోటీసులో పేర్కొన్నారు.

## హైర్ బస్ డ్రైవర్ల సమ్మెతో ఆగిపోయిన 40 బస్సులు



**కావలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** ఆన్ కాల్ డ్రైవర్లగా తీసుకోవాలని హైర్ బస్ డ్రైవర్లు శనివారం కావలి ఆర్టీసీ బస్టాండ్ వద్ద మెరుపు సమ్మె చేపట్టడం జరిగింది. వీరి సమ్మె కార ణంగా దాదాపు 40 బస్సులు ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురికా వడం జరిగిం ది.ఈ సందర్భంగా హైర్ బస్ డ్రైవర్లు పలు డిమాండ్లను తీర్చాలని కోరారు కనీస వేతనాలు ఇవ్వాలని, ఆన్ కాల్ డ్రైవ ర్లుగా తీసుకోవాలని, పిఎఫ్, ఈఎస్ఐ లు ఏర్పాటు చేయాలని పలు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడారు హైర్ బస్సుల డ్రైవర్ల పై ఆర్ టి సి యాజమాన్యం దౌర్జన్యం చేయడమే కాకుండా మమ్ములను ఆన్ కాల్ డ్రైవర్లుగా తీసుకోకుండా ఆటో, ట్రాక్టర్ ఇతర డ్రైవర్లను డ్రైవర్లుగా తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.కావలి డిపోలోగత 13 సంవత్స రాలుగా పనిచేస్తున్న డ్రైవర్లను పక్కనపెట్టి ఇతర డ్రైవర్లను తీసుకోవడం జరుగుతుందని తెలియ జేశారు. ఈ విషయంపై ఆర్టీసీ అధికారులను అడగగా హైర్ బస్సు డ్రైవర్లు ఆన్ కాల్ డ్రైవర్లుగా పనికిరారని తీసుకోవడం జరగదని చెబుతున్నారని తెలియజేశారు. మేము వేరే డిపోలలో ఆన్ కాల్ డ్రైవర్లుగా వెళ్లాలనుకుంటే కావలి ఆర్టీసీ అధికారులు తీసుకోవద్దని ఇతర డిపోలకు చెబు తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు. మమ్ములను ఆన్ కాల్ డ్రైవర్లుగా తీసుకొని తగిన జీతాలు ఇవ్వాలని కోరారు. పట్టణ సిఐటియు గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచినయ్య మరియు హైర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఏషియన్‌పెయింట్స్‌రాష్ట్ర ఉత్తమ అచీవ్‌మెంట్ అవార్డును అందుకున్న "కోటా"



**నెల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త-విద్య :** ఏషియన్ పెయింట్స్ సంస్థలో అ ధ్యధిక మైన సేల్స్ చేసినందుకుగానూ నగరంలోని స్థానిక సంతపేటలోగల సింహ పురిహార్డ్ వేర్స్ అండ్ పెయింట్స్ అధినేత కోట సూర్య నారాయణకు ఆసంస్థ ఉత్త మ అచీవ్ మెంట్ అవార్డు-2025 ను అందజేశారు. రాజస్థా న్‌లోని ఉదయ్‌పూర్‌లో ఏషియన్‌సెయింట్స్ నిర్వహించిన రాయల్ వేడుకలు కార్యక్రమంలో కోటా కు ఈ అవార్డును సంస్థ ప్రతినిధులు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కోట సూర్యనారాయణ మాట్లాడుతు ఆంధ్ర రాష్ట్రవ్యాప్తంగా తాము ఉత్తమ రెవెన్యూను సాధించినందుకు గానూ సంస్థ తమను ఈఅవార్డుకు ఎంపిక చేసి సత్కరించటం జరిగిందని, ఇది తమకెంతో సంతోషంగా ఉందన్నారు. తమ కుటుంబ సభ్యుల సమిష్టి కృషితో ఇది సాధ్యమైందని తెలిపారు.అలాగే తాము నగరంలో సంస్థ సౌజన్యంతో అనేక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించటం జరిగిందని గుర్తుచేశారు. సంస్థ సహాయ సహకారాలతో రానున్న రోజుల్లో వినియోగదారుకలు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కోటసూర్యనారాయణ కుటుంబ సభ్యులు, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు "సరయూహీరో" ఆధ్వర్యంలో వీడా బైక్స్‌తో భారీ ర్యాలీ



**నెల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త-విద్య :** తమ షోరూం ఆధ్వర్యంలో నేడు వీడా బైక్స్‌తో నగరంలో భారీ ర్యాలీని చేపట్టనున్నామని సరయుహీరో షోరూం అధినేతలు అప్పల రాజ్‌కుమార్, అప్పల దిలీప్‌లు తెలిపారు.శనివారం నగరం లోని స్థానిక సరయు హీరో షోరూంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇండియా బుక్ ఆఫ్‌రికార్డు ను కొల్లగొట్టాలనే ఉద్దేశ్యంతో నేడు ఆదివారం ఉద యం 7 గంటలకి తమ షోరూం నుండి వీడా బైక్స్ తో ర్యాలీని నిర్వహించటం జరుగుతుందన్నారు. మినిబైపాస్‌లోని తమ షోరూం నుండి ఈ ర్యాలీ కేవిఆర్ సెంటర్ వరకు వెల్లుతుందని, అక్కడ నుండి ఆర్టీసీ , విఆర్‌సి గాంధీబొమ్మ సెంటర్, కనకమహల్ సెంటర్ , ఆత్మకూరు బస్టాండు సెంటర్‌ల మీదుగా తిరిగి షోరూంకు చేరుకోనుందన్నారు. ఈ ర్యాలీలో పాల్గొన్న వీడా బైక్స్ వినియోగదారులకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్స్ తోపాటూ అద్భుతమైన బహుమతులను కూడా అందించటం జరుగుతుందన్నారు. అందరూ వీడా వినియోగదారులు పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయ్యాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా టపాసులు అమ్మితే చర్యలు



**సైదాపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త** దీపావళి పండుగ సందర్భంగా ఎటువంటి అనుమతులు లే కుండా టపాసులు నిల్వ ఉంచినా, అమ్మిన వా రిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహ సీల్దార్ ఎం.సుభద్ర, ఎస్సై కాంతికుమార్ తెలి పారు. సైదాపురంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను శనివారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టపాసులు అమ్మేవారు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, ఎటువంటి అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన అమ్మినా చట్టరీత్య నేరమని వారు తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై కాంతి కుమార్ హెచ్చరించారు.

## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ పునః నిర్మాణం చారిత్రాత్మకం వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి



**నెల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త-విద్య :** శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణు గో పాల స్వామి వారి ఆలయ పునర్నిర్మాణం భక్తుల మనోభావాలకు అనుగుణంగా జరు గుతుందని, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నేతృత్వంలో ఆలయానికి పూర్వ వైభవం చేకూరేందుకు కృషి చేస్తామని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక మూలాపేట నందుగల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి వారి ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ అధికారులు, స్థపతి, స్థానిక భక్తులు పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తో పాటు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేమిరెడ్డికి తీర్థ ప్రసాదాలతో పాటు వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు ఆలయ నిర్మాణంకు సంబంధించిన విధివిధానాలను వివరించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయాల పునరుద్ధరణ లో భాగంగా శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయాన్ని పునర్ నిర్మించేందుకు రాష్ట్ర మంత్రులు సంకల్పించడం జరిగిందన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోద ముద్ర వేశారన్నారు. ఎంతోకాలంగా ఆనం కుటుంబం ఆలయానికి ట్రస్టీగా కొనసాగుతున్నారని, వారి హయాంలో ఆలయం ఎంతో అభివృద్ధి చెంది స్వామివారి ఆస్తులు గణనీయంగా పెరిగాయి అన్నారు. ఈ క్రమంలో దేవాదాయ శాఖ మంత్రిగా ఆలయ పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టడం విశేషకరమన్నారు. దేవాదాయ శాఖ అధికారులు అందుకు సం బంధించిన నిర్మాణ నమూనాను సిద్ధం చేశారన్నారు. దేవాదాయ శాఖ స్థపతులు, ఆలయ అర్చకులు, స్వామివారి భక్తులతో సంప్రదించి వారి సూచనలు సలహాలు మేరకు నిర్మాణ పనులు చేపట్టనున్నమన్నారు. గతంలో ఆలయం నిర్మాణం సమయంలో యమ బాధలు ఉండకూడదన్న ఉద్దేశంతో దక్షి ణ భాగంలో ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందనీ, స్వామివారి కల్యాణోత్సవాలు వైభవంగా జరిగేందుకు అనుకూలంగా నిర్మాణం చేపట్టారన్నారు. మొట్టమొదటిసారిగా దళితులకు ఆలయ ప్రవేశ కల్పించిన దేవస్థానం ఏదైనా ఉందంటే అది శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం మాత్రమే అన్నారు. అప్పట్లోనే ఆలయ ప్రాంగణంలో నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట జరిగిందన్నారు. ఇప్పటివరకు దేవస్థానం ఆస్తులను కాపా డుకుంటూ వచ్చింది ఆనం కుటుంబమేనన్నారు. ఆలయ నిర్మాణం కోసం త్రిదండి పీఠాధిపతి శ్రీ చిన్న జీయ ర్ స్వామి వారిని సంప్రదించి నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ప్రజలందరికీ మంచి జరిగేలా గుడి పునర్నిర్మాణం జరుగుతుందని దేవాదాయ శాఖ ఆనం రామనారాయణరెడ్డి మంత్రి తనతో చెప్పడం జరిగిందన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వేమిరెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం పలువురు స్థానిక భక్తులు తమ సమస్యలను వేమిరెడ్డికి వివరించారు సానుకూలంగా స్పందించిన ఆయన నిర్మాణంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు ఆర్ జె సి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్, రాష్ట్ర దేవాదాయశాఖ స్థపతి పి పరమేశ్వరప్ప, కర్నూలు సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్ సతీష్, గుంటూరు డివిజనల్ ఇంజనీరు సిహెచ్ శ్రీనివాసులు నెల్లూరు ఏఈ మురళీమోహన్ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు స్థానిక భక్తులు పాల్గొన్నారు

## చెరువును తలపిస్తున్న గ్రంథాలయం




**కొడవలూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** మండల కేంద్రం సచివాలయం ప్రాం గణంలో ఉన్న గ్రంథాలయం చెరువును తలపిస్తుంది. పాఠకులు గ్రంథాలయం కు వెళ్లాలంటే ఇబ్బందులు పడు తు న్నారు. అయితే సచివాలయం ప్రక్కన ఉన్న అధికారులు ఏమాత్రం పట్టించు కోకపోవడం చర్చనీయాంశంగా మా రింది. కురుస్తున్న వర్షాల వలన వర్షపు నీరు నిల్వ చేరి మురికి నీరుగా మారి దుర్వాసనతో పాటు, దోమలు కూడా విపరీతంగా పెరిగే అవకాశం ఉందని, మండల అధికారులు చొరవ చూపి గ్రంథాలయ ప్రాంగణానికి పరిష్కారం చేయాలని పాఠకులు కోరుతున్నారు.

## డిఆర్డిఏ పీడీచే స్త్రీ నిధి పోస్టర్ ఆవిష్కరణ



**నెల్లూరు (కలెక్టరేట్) అక్టోబర్ 18, ప్రభాత వార్త** స్త్రీ నిధి పథకానికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) కా ర్యాలయంలో జరిగింది. స్త్రీ నిధి ఆవి ష్కరించిన డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగ రాజకుమారి ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలోని మహి ళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ నిధి పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పథ కంలో భాగంగా స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు రూ. లక్ష రూపాయల వరకు రుణం ఇవ్వడం జరుగుతోందని 36 నెలలలో ఈ రుణాన్ని తిరిగి చెల్లించాల్సి ఉందన్నారు. ఎందుకు సంబంధించి వడ్డీ 11 శాతంగా పేర్కొన్న ఆమె ఈ రుణం పొందేందుకు దరఖాస్తు రుసుము లేదని ప్రాసెసింగ్ ఫీజు లేదన్నారు. తీసుకున్న రుణాన్ని మొబైల్ యాప్ ద్వారా కూడా తిరిగి చెల్లించవచ్చున్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాలలో ఉన్న సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఇంటికో చెట్టు నాటండి

### - పర్యావరణాన్ని కాపాడండి- చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ



**బుచ్చి అక్టోబర్ 18 ప్రభాతవార్త** పర్యావరణ పరిరక్షణకు చెట్టు పెంచడం ఒకే పరిష్కారమని మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని 20వ వార్డు రామచంద్రాపురం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రామచంద్రాపురం గ్రామంలో చెట్లు నాటారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆమె ప్రజల్ని కోరారు. కలుషితమైన వాతావరణంలో నుండి స్వచ్ఛమైన అక్సిజన్ లభించాలంటే చెట్లు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నారు. ఇళ్లలోని చెత్త చెదారాలు ఇతర వ్యర్థాలు వీధుల్లో కాలువల్లో వేసి అపరిశుభ్రంగా మార్చవద్దని ఆమె హితవు పలికారు. కాలువలలో చెత్తా చెదారాలు వేయడం వల్ల కాలువలో నీరు వెళ్ళకుండా అడ్డుపడతాయని ఆమె తెలిపారు. తద్వారా దోమలు పెరిగి ప్రజలు అంటురోగాల బారిన పడుతారని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం ప్రజలకు ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ కమీషనర్ డి.బాలకృష్ణా, వైస్ చైర్మన్ పఠాన్‌నస్రీన్, కౌన్సిలర్లు కత్తిశ్రీదేవి, కత్తినాగరాజు,ఏఇ వెంకటేష్, పూజిత,మెప్మాసీఈఒనర్మద,టిడిపినాయకులు పెంచలయ్య,రమణారెడ్డి,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా టపాకాయాలు విక్రయిస్తే కఠిన చర్యలు : సిఐ శ్రీనివాసులురెడ్డి



**బుచ్చి అక్టోబర్ 18 ప్రభాతవార్త** దీపావళికి సంబందించి బుచ్చిరెడ్డిపాళెం మండల పరిధిలో 25 షాపులకు మాత్రమే అనుమతి ఉందని సిఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ దుకాణాలు ఊరు బయట లైలాదియేటర్ ఎదురుగా ఉన్న స్థలంలో పెట్టుకోవాలని ఆయన సూచించారు. రెండు మూడు రోజులు మాత్రమే షాపులు పెట్టుకోవాలని సూచించారు. షాపులు ఎక్కడ బడితే అక్కడ పెట్టుకోకడదని హెచ్చరిం చారు. లక్కీ డీప్ నిర్వహించి షాపులు కేటాయించడం జరుగు తుందని అన్నారు. ముందు జాగ్రత్త చర్యలు ఇసుక,నీళ్ళు పెట్టుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ సంతోష్‌రెడ్డి తదితరులున్నారు.

## నలంద స్కూల్ నందు ముందస్తు దీపావళి వేడుకలు



**కావలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** కావలి పట్టణం వెం గళరావు నగర్‌లో ఉన్న నలంద వరల్డ్ స్కూల్ నందు ముందస్తు దీపావళి వేడుకలు శనివారం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నలంద వర ల్డ్ స్కూల్ కరస్పాండెంట్ ఫహీమ్ మాట్లాడారు ముం దుగా అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాకుండా టపాసులు నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడు దామని నినాదంతో ప్రజలందరూ ముందుకు సాగాలని కోరారు.దీపావళి అంటే దీపాల వరస అని దీపాల పండుగ అమావాస్య రోజుల్లో వస్తుంది కాబట్టి దీపాలను వరుసగా వెలిగించి ఆ వెలుగుల్లో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని పురాణాల ప్రకారము శ్రీకృష్ణుడు నరకాసుడు రాక్షసుడిని చంపి ప్రజలను దేవతలను మనం మనలను వారి బాధలనుండి రక్షించారు కాబట్టి చెడుపై మంచికి విజయంగా భావిస్తారని ఈ పండుగ సందర్భంగా టపాసులను బాణాసంచా కాల్చడానికి నిషేధించడం ద్వారా పిల్లలు పెద్దలు పర్యావరణం హితమై దీపావళిని జరుపుకోవాలని తెలియజేశారు నలంద వరల్డ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫరీదా మాట్లాడారు ఈ దీపావళి పండగ సందర్భంగా వెలిగించే దీపాల కాంతులు అజ్ఞానం అనే అంధకారాన్ని పాల ద్రోలి మన దరిద్ర యొక్క విలువలను కాపాడే జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ముఖ్యంగా టపాసులు నుండి వెలువడే విషపూరితమైన వాయువుల నుండి వాటి ద్వారా వెలువడే వ్యర్థాల నుండి మన ప్రాణాలకు ఎంతో హాని కలుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక తరలింపు విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించాలి



**కోవూరు, అక్టోబరు 18 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఇసుకకు సంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుకపై ఇప్పటికే ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను పాటించి ఇసుకను తోలుకోవాలని, ఎవరూ కూడా అక్రమ ఇసుక రవాణా చేయకూడదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే ప్రభుత్వ ఉత్తర్వులమేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇసుక ఎవరికైతే అవసరమో వారు ముందుగానే రిజిస్టర్ చేసుకోవాలని , రిజిస్టర్ చేసిన పత్రాలను ట్రాక్టర్ డ్రైవర్లకు ఇచ్చి పంపాలని సూచించారు. పెన్నానదిపరివాహక ప్రాంతాల్లో ఇసుక తరలింపు విషయంలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు నడుచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బషీర్, ఇసుక ట్రాక్టర్ల యజమానులు, తదితరులు ఉన్నారు.

## రక్తదానశిబిరాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం



**ఆత్మకూరు,అక్టోబరు18,ప్రభాతవార్త :** ఆత్మకూరులో శనివారం పోలీసులు స్థానిక డిఎస్‌పి కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానశిబిరాన్ని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈనెల21 వ తేదీన పోలీస్‌అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయగా మంత్రి ప్రారంభించి రక్తదానం చేసినవారిని అభినందించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అందరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని రామనారాయణరెడ్డి కోరారు. ప్రజలరక్షణలో విధులు నిర్వహిస్తూ అశువులు బాసిన అమరపోలీసులను అందరం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్‌పి వేణుగోపాల్, సిఐ,ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ఆర్డీవో పావని, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## శేషు స్కూల్‌లో దీపావళి వేడుకలు ధూంధాంగా



**నెల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త-విద్య :** దీపావళి పండుగ ముందస్తు వేడుకలతో శేషు స్కూల్ ప్రాంగణం ఆనందోత్సాహలతో మార్మో గింది. దీపావళి ధమాకా పేరుతో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులు,ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులను మంత్రముగ్ధులను చేసింది. శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి చేసిన నరకా సుర సం హారం, లక్ష్మణ సమేత సీతారామచంద్రుల అయోధ్య రాక, క్షీరసాగర మథనం- లక్ష్మీదేవి ఆవిర్భావం, నరకాసుర వధ వంటి ఆధ్యాత్మిక సన్నివేశాలు శశికళా మేడమ్ ఆధ్వర్యంలో అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థుల కళాత్మక ప్రతిభ, వేషధారణ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శేషు మాట్లాడుతూ విద్యాభ్యాసమే కాకుండా పిల్లలు మన సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. తప్పు చేసినప్పుడు తల్లి తనయుడినైనా శిక్షిస్తుంది. అదే విధంగా ప్రతి విద్యార్థి మంచి మార్గంలో నడవాలి. బాధ్యతగా ప్రవర్తించాలి అని చెప్పారు. అలాగే దీపావళి సందర్భంగా టపాకాయలు కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో టిప్పు, జశ్వంత్, అవినాష్, రాహుల్, కావేరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మదీనావాచ్స్‌షోరూంలో దీపావళి ప్రత్యక ఆఫర్లు



**నెల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త-విద్య** ఈ దీపావళి పండును పురస్కరించుకుని వినియోగదారులకు పండుగ సంబరాలను అందించేందుకు తమ సంస్థలో దీపావళి ప్రత్యేక ఆఫర్లను ప్రవేశ పెట్టడం జరిగిందని మదీనావాచ్స్(గ్రాప్స్) అధినేత, అంతర్జాతీయ మానవహక్కుల పరిరక్షణ మిషన్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ షేక్.ఇంతియాజ్ తెలిపారు. శనివారం నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లోని మదీనా వాచ్స్ షోరూంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అంతర్జాతీయ, జాతీయ స్థాయి కంపెనీలపైన డీజిల్, ఫాజిల్, ఫ్లాస్‌ట్రాక్, బ్రెటిలీ,టైంలాండ్, సికో,సిటిజన్స్, టైటాన్, ఎన్‌షా, వాచ్స్ పై 55శాతం వరకు రాయితీని ప్రకటించటం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్ ధరలుదీపావళి పండుగ వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయ న్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.